## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ వార్డు మెంబర్ - మంద జగన్



**సికింద్రాబాద్/జూన్ 28(జర్నలిస్ట్ వార్త);**నేడు పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ బాల్వాడి స్కూల్, ఎఆర్కె నగర్ అంగన్వాడి స్కూల్ పలు ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని 0-5 సంవత్సరాల చిన్నారికి మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ రెండు చుక్కలు - నిండు జీవితానికి అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు సురక్షితం చేయడానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, కొండ కిషోర్, మంద మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్



**సికింద్రాబాద్/ జూన్ 28(జర్నలిస్ట్ వార్త);**
ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కింటి కాలనీ, గోకుల్ నగర్, సండే మార్కెట్, నాగార్జున నగర్, షిరిడి సాయి నగర్ పలు ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని పేర్కొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్



**సికింద్రాబాద్/ జూన్ 28(జర్నలిస్ట్ వార్త);**నేడు ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ వారసిగూడ బాలాజీ స్కూల్ లోని పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని 0-5 సంవత్సరాలు ఉన్న చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారి చిరునవ్వులకు భరోసా పోలియో చుక్కలు మన జీవితానికి రక్షణ కవచమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన రేపటి కోసం, రెండు చుక్కలతో పోలియోను తరిమికొడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్సి రెడ్ క్రాస్ డాక్టర్ ఎలిజబెత్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

## ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి

## : ఇంచార్జ్ సర్పంచ్ మాట్ల హరికుమార్

**భీమదేవరపల్లి/జూన్28 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఇంచార్జ్ సర్పంచ్ మాట్ల హరికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్ల హరికుమార్ మాట్లాడుతూ, 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. "రెండు చుక్కలు పోలియోకు పూర్తి రక్షణ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, తమ చిన్నారులను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏఎన్ఎం వనజ, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశా కార్యకర్త రేణికుంట్ల భాగ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలి

**పర్వతగిరిలో పోలియో కేంద్రాలను పరిశీలించిన మండల వైద్యాధికారి ఉదయ్ రాజ్.**



అన్నారం గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మెడికల్ ఆఫీసర్ ఉదయ్ రాజ్.. ఏఎన్ఎం ఉష కుమారి.



పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చిన్నారులకు పల్స్ చుక్కలు వేస్తున్న ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్ మమత, రమ, ప్రశాంతి, గ్రామపంచాయతీ చిన్నారుల లిస్టు పరిశీలిస్తున్న మండల వైద్యాధికారి ఉదయ్ రాజు.

**పర్వతగిరి/ జూన్ 28 (జర్నలిస్ట్ వార్త):**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని పర్వతగిరి మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయరాజు సూచించారు. ఆదివారం మండలంలోని, పర్వతగిరి, రోల్లకల్, కల్లెడ రావూరు, గ్రామంలో ఉన్నా పోలియో కేంద్రాలను పరిశీలించిన ఆయన, చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తీరును గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అందరి బాధ్యత అని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ చిన్నారులను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



రావూరు గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఏఎన్ఎం జ్యోతి, ఆశ లావణ్య, పోలియో కేంద్రన్నీ పరిశీలించిన మెడికల్ ఆఫీసర్ ఉదయ్ రాజ్.



కల్లెడ గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఏఎన్ఎం సంపూర్ణ, ఆశ శ్రీలత, కేంద్రాన్ని పరిశీలించిన వైద్యాధికారి ఉదయ్ రాజ్



రోల్లకల్ గ్రామపంచాయతీలో పోలియో డ్రాప్స్ వేస్తున్న ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ రమా, ఏఎన్ఎం . పోలియో చుక్కల కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల వైద్యాధికారి ఉదయ్ రాజ్.